విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



శంకుస్థాపన చేసిన ప్రతి పనిని ప్రారంభించడమే ప్రభుత్వ విధానం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శంకుస్థాపన చేసిన ప్రతి పనికి నిధులు కేటాయించడం, పనులు పూర్తి చేసి ప్రారంభించడం అనే ప్రక్రియ ప్రస్తుత ప్రభుత్వ విధానమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సర్వేపల్లి నియోజక వర్గంలోని టీ పి గూడూరు మండలం పేడూరు పంచాయతీ పరిధిలోని కొలిదిబ్బ గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కాకాణి కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తొలుత కొలిదిబ్బ గ్రామంలో పలు అభివృద్ధి పనులను మంత్రి కాకాణి ప్రారంభించారు.అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమఫలాలు అందుతున్న వైనం తెలుసుకుంటూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రామాల్లో పర్యటనల సందర్భంలో మౌలిక వసతులు కరువైన పరిస్థితులు కన్పించేవని, నేడు గ్రామాల కనీస అవసరాలైన రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కొలిదిబ్బ గ్రామానికి వచ్చే ప్రధాన రోడ్డును 50 లక్షల రూపాయలతో, అదేవిధంగా గ్రామంలోని అంతర్గత రోడ్లకు 85 లక్షల నిధులు వెచ్చించి పూర్తిచేసి ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా ప్రతి పనికి నిధులు కేటాయించి, పూర్తి చేసి ప్రారంభించడం అనే ప్రక్రియ ప్రభుత్వ విధానమన్నారు. గతంలో ఎవ్వరూ చేయని విధంగా వివిధ వర్గాల ప్రజలకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, రాష్ట్రాన్ని భారతదేశానికే తలమానికంగా నిలిపిన ఘనత రాష్ట్ర

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమంలోయంపి డిఓహేమలత, వివిధ శాఖలమండలఅధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యకు పెద్ద పీట వేయాలి

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అక్షరం పరమం పదం అంటే గొప్ప గమ్యం అంటూ మన పెద్దలు తెలియజేశారు. అక్షరం అంటే మనం నేర్చుకునే మాటలు కాదు, మనల్ని ముందుకు నడిపే విజ్ఞానందేశ భవిష్యత్ అయిన రేపటి పౌరులను తీర్చిదిద్దటమే అక్షరాల అక్షర సంకల్పం విద్య, సంస్కృతి వేర్వేరు కావు..భాష, సంస్కృతులకు అవినాభావ సంబంధం ఉంది మన ఆట, పాట, భాష, యాస, కట్టు, బొట్టులను కాపాడుకోవాలినెల్లూరు సరస్వతి నగర్ అక్షర విద్యాలయ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్వ ఉపరాష్ట్రపతివిలువలతో కూడిన విద్యకు పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా పాఠశాలలు మన భారతీయ సంస్కృతిని విద్యలో భాగంగా రేపటి పౌరులకు అందించాలని పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. నెల్లూరు సరస్వతి నగర్ లో ఉన్న అక్షర విద్యాలయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ విలువలతో కూడిన విద్యను అందించాలనే సంకల్పంతో ఏర్పాటైన అక్షర, ఆ స్ఫూర్తి కాపాడుకోవటం అభినందనీయమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక విద్యా విధానాలను అధ్యయనం చేస్తూ, అందులో ఉత్తమమైన వాటిని స్వీకరిస్తూ భావి భారత పౌరులను భవిష్యత్ భాగ్య విధాతలుగా తీర్చిదిద్దుతున్న అక్షర పాఠశాల కరస్పాండెట్ దీపా వెంకట్ని ప్రత్యేకంగా అభినందించారు. అక్షరం పరమం పదం అంటే గొప్ప గమ్యం అంటూ అక్షరం గొప్ప తనాన్ని నారాయణ సూక్తం తెలియజేసిందన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు, అక్షరం అంటే మనం నేర్చుకునే మాటలు కాదు, మనల్ని ముందుకు నడిపే విజ్ఞానం అని తెలిపారు. మన దేశ భవిష్యత్ యువత భుజస్కందాల మీద ఉందన్న ఆయన, యువత ఉన్నతంగా ఆలోచించాలని, మన సంస్కృతిలో భాగమైన షేర్ అండ్ కేర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సహా వెంకటాచలం చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

బదిలీ న్యాయమూర్తికి ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు జిల్లా ఐదో అదనపు న్యాయమూర్తి ఎం మాధురి రాజమహేంద్రవరం ఫ్యామిలీ కోర్టు జడ్జిగా బదిలీ అయ్యారు. ఆమెకు జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ లో మంగళవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఏపీ బీసీ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను సన్మానించి వీడ్కోలు పలికారు. ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క శీనయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి నక్కల నాగరాజు తదితరులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఇర్ల వెంకట రమణయ్య, గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలన అవినీతి, దోపిడీమయం: టిడిపి

విశాలాంధ్ర-లింగసముద్రం : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని లింగసముద్రం మండలంలోని ఆర్.ఆర్.పాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, వైసిపి నాయకులు గడపగడపకు తిరుగుతూ మీ అకౌంట్లో డబ్బులు వేశాం అంటూ ప్రచారం చేస్తున్నారని, కానీ పన్నులు, చార్జీలు పెంచడం, అవినీతి, అక్రమాల రూపంలో ఎంత దోచుకు తింటు న్నారో ప్రజలకు వాస్తవాలు చెప్పగలరా అని ప్రశ్నించారు. ఒక చేత్తో గోరంత ఇస్తూ, ప్రజల సొమ్మును కొండంత దోచుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నిలబెట్టుకోలేకపోయారని నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీపై, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు , లోకేష్ పై లెక్కలేనన్ని నిందలు వేసి దుష్ప్రచారం చేశారని అన్నారు. ఎన్నికలయ్యాక కొద్ది రోజుల్లోనే అవన్నీ అబద్ధాలని తేలిపోయిందని, ప్రజలు వాస్తవాలను ఎప్పుడో గమనించారని తెలిపారు. చివరకు జగన్మోహన్ రెడ్డి

బాబాయ్ వైయస్ వివేకానంద రెడ్డి హత్య విషయంలోనూ చంద్రబాబు నాయుడు పై బురదజల్లే ప్రయత్నం చేశారని, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే దారుణానికి పాల్పడినట్లు సిబిఐ తేల్చిందన్నారు. ఏ విషయంలో గమనించినా, జగన్మోహన్ రెడ్డికి విలువలు విశ్వసనీయత లేవన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా సమస్యలు గురించి ప్రజలు ప్రస్తావిస్తున్నారని, వైసీపీ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ఆ పార్టీ నేతలకు నాగేశ్వరరావు సవాల్ విసిరారు. అప్పటి తెలుగుదేశం పాలన గొప్పతనాన్ని, ఇప్పటి వైసీపీ దుర్మార్గపు పాలనకు మధ్య తేడాలను ప్రజలకు వివరించాలని స్థానిక పార్టీ నాయకులకు సూచించారు. రాబోయే ఎన్నికల కోసం పార్టీ నాయకులంతా కలిసిమెలిసి కష్టపడి, కందుకూరులో తెలుగుదేశం జెండా ఎగిరేలా కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పరిపాలన కోసం ప్రజలు ఎదు రు చూస్తున్నారని, మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని నాగేశ్వరరావు తెలిపారు.

పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని సందర్శించిన ఎస్పి, ఆర్డిఓ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం,పెంచలకోన ప్రముఖ పుణ్యక్షేత్రం నందు స్వయంభు గా వెలసియున్న పెనుశీలల క్ష్మీనరసింహాస్వామివారి బ్రహ్మో త్సవాలు మేనెల 1 వ తేదీ నుం డి ప్రారంభమగు సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్. పి కె. తిరుమలేశ్వర రెడ్డి ఐ పి ఎస్ ,ఆర్ డి ఓ ఏ. మ లోల మరియు ఆత్మకూరు డివి జనల్ డి ఎస్ పి ఎన్.కోటారెడ్డి విచ్చేసి భక్తులకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు, క్యూలైన్లు ఏర్పాట్లు, వాహన ముల పార్కింగ్, రోడ్ల మరమ్మతు గురించి స్వయంగా పరిశీలించారు. దేవస్థాన సిబ్బం దికి, రాపూరు సిఐ కోటీ శ్వరావు, ఎస్ ఐ క్రాంతికుమార్, విద్యుత్ శాఖ ఇతర శాఖల వారికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ పాలకవర్గ చెర్మన్ తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణ అధి కారి కె.జనార్ధన రెడ్డి,ఆలయ మర్యాదలతో, ఆలయ అర్చకు లు ,వేద పండితులు, సిబ్బంది మంగళ వాయి ద్యాల తో స్వాగతం పలికి శ్రీవా రికి ప్రత్యేక పూజలు చేయించి దేవ స్థానం తీర్థ ప్రసాదాలు అందించారు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు లో వైఎస్ఆర్టిఎఫ్ ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ రెడ్డి గొప్పతనాన్ని గురించి తెలియజేశారు. ఉపాధ్యాయులు సమస్యలకు పరిష్కారం చూపడం లో చంద్రశేఖర్ రెడ్డి చూపుతున్న చొరవ ప్రశంస నీయమని తెలిపారు.అనంతరం పలువురు చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు జాలిరెడ్డి,జిల్లా అధ్యక్షులు వాసు ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగనన్నలో డాక్టర్ చెన్ను ప్రసాద్

విశాలాంధ్ర-లింగసముద్రం : కందుకూరు శాసనసభ్యులు శ్రీ మానుగుంట మహేందర్ రెడ్డి ఆదేశం మేరకు మండల పరిధిలోని పెద పావని గ్రామంలో సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి సలహాదారు డాక్టర్ చెన్ను ప్రసాదు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెంచల కోన బ్రహ్మోత్సవాలకు రండి

ముఖ్యమంత్రిని ఆహ్వానించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరి నియోజకవర్గంలోని రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో వెలసిన పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవా లు మే నెల 1వతేది నుండి 7వ తేది వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని సిఎం కార్యాలయం లో తిరుపతి జి ల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

మోటార్ వాహనాలను దివ్యాంగులకు ఇవ్వాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: అర్హులైన దివ్యాంగ లబ్ధిదారు లకు ప్రభుత్వం మంజూరు చేసిన మూడు చక్రాల మోటా రు వాహనాలను తక్ష ణ మే ఇవ్వాలని, వికలాం గుల హక్కుల పోరాట సమితి నాయకులు ఆవుల నాగేంద్ర, గూడూరు వెంకటరామయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉచిత మూడు చక్రాల మోటార్ వాహనాల మంజూరు కొరకు లబ్ధిదారుల ఎంపిక గతంలో ప్రభుత్వం నిర్వహించిందని తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారని తెలిపారు. ఇప్పటికే మూడు చక్రాల వాహనాలు జిల్లా కేంద్రానికి అధికారులు తీసుకు వచ్చారని తెలిపారు. లబ్ధిదారులకు ఆ వాహనాలను ఇచ్చేం దుకు కాలయాపన చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. తక్షణ మే మోటారు వాహనాలను లబ్ధిదారులకు అందజేసేయాల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - కావలి : రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కార్యాలయంలో కావలి రూరల్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. కావలి రూరల్ మండల 7వ క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లతో ఐటీడీపీ ఆధ్వర్యంలో ఇంటిగ్రేడ్ డిజిటల్ శిక్షణ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు. పార్లమెంట్ ఐటీడీపి కోఆర్డినేటర్ షేక్ రసూల్, కావలి నియోజకవర్గ ఆర్ టిఎస్ ట్రైనర్ తుమ్మల హరీష్, హౌస్ మ్యాపింగ్ కోఆర్డినేటర్ కార్తీక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోసూరు వెంకటేశ్వర్లు, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఆర్ టిఎస్, మన టీడీపీ యాప్ ల నిర్వహణ, హౌస్ మ్యాపింగ్ అంశాలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేలా యాప్ లను వినియోగించుకోవాలన్నారు. అలాగే హౌస్ మ్యాపింగ్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. మరింత ఉత్సాహంతో పనిచేస్తూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

టిడిపిలో చేరిన 24 కుటుంబాలు.

విశాలాంధ్ర- లింగసముద్రం: మండలంలోని ఆర్.ఆర్.పాలెం గ్రామంలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో, గ్రామానికి చెందిన 24 కుటుంబాల వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి, తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వారు పార్టీలో చేరగా, నాగేశ్వరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వైసిపి పరిపాలనలో అభివృద్ధి ఏమీ జరగడం లేదని.తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్న నమ్మకంతో తెలుగుదేశంపార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన బీద మస్తాన్‌రావు

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు జిల్లా కొత్త కలెక్టర్ హరినారాయనన్. ఎమ్మి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మర్యాద పూర్వ కం గా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ కార్యాలయంలో శిక్షణ

విశాలాంధ్ర - కావలి : నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి పట్టణ, బోగోలు, అల్లూరు మండలాల క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లతో ఐటీడీపీ వారిచే ఇంటిగ్రేడ్ డిజిటల్ శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు. నెల్లూరు పార్లమెంట్ ఆర్ టిఎస్ ట్రైనర్ గొట్టిపాటి మనోరమ, పార్లమెంట్ ఐటీడీపి కోఆర్డినేటర్ షేక్ రసూల్, కావలి నియోజకవర్గ ఆర్ టిఎస్ ట్రైనర్ తుమ్మల హరీష్, హౌస్ మ్యాపింగ్ కోఆర్డినేటర్ కార్తీక్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, బోగోలు మండల పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, అల్లూరు మండల పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు హాజరయ్యారు. ఆర్ టిఎస్, మన టీడీపీ యాప్ ల నిర్వహణ, హౌస్ మ్యాపింగ్ అంశాలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు.

మసీదు పల్లి మాన్యం పరిశీలన

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని మసీదు పల్లి మాన్యమును జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీదు పల్లెలో వక్ఫ్ బోర్డు కు సంబంధించిన భూమి వందలాది ఎకరాలు ఉందని వారు తెలిపారు. ప్రస్తుతము పొలాలు అన్యాక్రాంత మయ్యాయి అన్నారు. పరిశీలన అనంతరం జిల్లా వక్ఫ్ బోర్డు కు నివేదిక సమర్పిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు స్పందించి అన్యాక్రాంతమైన ఆస్తులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ షాజహాన్ డైరెక్టర్లు గడాల్సి ఎస్దాని, దస్తగిరి, మునీర్, ఉదయగిరి ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ పాల్గొన్నారు.

న్యాయ విద్యార్థుల ఆధ్వర్యంలో భోజన పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: న్యాయ విద్యార్థుల చేత ప్రారంభించబడిన సంస్థ హెూప్ (హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఫర్ పీపుల్ ఎంపవర్మెంట్) ఆధ్వర్యంలో స్వర్ణ దీపం ఆశ్రమంలో భోజన పంపిణీ చేశారు.న్యాయ విద్యార్థిని సుజాత మిత్రుల సహకారంతో వేదాయపాలెం స్వర్ణదీపం ఆశ్రమంలో భోజనం పంపిణీ చేశారు. న్యాయ కళాశాల విద్యార్థులు సుజాత, మణి , దివ్య మాట్లా డుతూ హెూప్ సంస్థ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.న్యాయ విద్యార్థులంగా, సమాజంలో మార్పు కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. సంతోషకరమైన వేడుకలను ఇలాంటి నిర్భాగ్యులకు భోజన పంపిణీ చేయడం ద్వారా ఉపయోగం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు వినేష్, న్యాయ కళాశాల విద్యార్థులు ప్రియ, సుహెల్, సుజిత్, శ్రావణి, సౌందర్య,విశాల్, మహంత్, ప్రకృతి, వేణిశ్రీ,చైతన్య,నరేష్, ప్రియాంక, సూహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీపై ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళ వారం మండలం లోని పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు సామాజిక తనిఖీ పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి వి జయంత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సోషల్ ఆడిట్ ప్రక్రియపై శిక్షణ తరగతులను ఈనెల 29వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శిక్షణా తరగతులలో పాఠశాలల్లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నాడు నేడు పనుల నిర్వహణ ప్రభుత్వా నిధుల వినియోగం పచ్చదనం పరిశుభ్రత విద్యార్థులలో అభ్యసన సామర్థ్యం అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులందరూ తమ పరిధిలోని యాజమాన్య కమిటీలతో ఆడిట్ నిర్వహణకు అవసరమైన అవగాహనను కల్పించాలని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలకు రండి..

టిటిడి చైర్మన్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండ లం లోని ప్రముఖ పుణ్య క్షేత్ర మైన పెంచలకోన బ్రహ్మోత్స వాలు మే 1వతేది నుండి 7 వ తేది వరకు జరుగు బ్రహ్మోత్సవా లకు తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదు రుమల్లి రాంకుమార్ రెడ్డి,పెంచ లకోన దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె.జనార్ధనరెడ్డి టిటిడి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డిని మ ర్యాద పూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవా లకు ఆహ్వానించి,ఆహ్వా న పత్రికను అందజెసారు.

ఘనంగా రామానుజా చార్యులు జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సద్గురు భగవాద్రా రామానుజా చార్యులు వారి జయంతి సందర్భం గా నెల్లూరు రంగనా యకులపేట లోని రంగనాథ స్వామి ఆలయం సమీపంలో నున్న రామానుజుల వారి విగ్రహానికి నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక వారి ఆధ్వర్యంలో పూలమాల అలంకరణ నిర్వహించారు. అనంతరం వేదిక జిల్లామహిళా అధ్యక్షురాలు రమాదేవి మాట్లా డుతూ విశిష్ట ద్వైత సిద్ధాంతకర్త రామానుజాచార్య జయంతి వెయ్యి సంవత్సరాలు దాటిందని, లక్షలాది మందిని సామాజిక వివక్షత నుంచి విముక్తిని చేసిన వ్యక్తి రామానుజుల వారు అని తెలిపారు. అందరి దుఃఖాలను దూరం చేయడానికి నేను ఒక్కడినే నరకం పాలైన ఆనందంగా అంగీకరిస్తాను. మాధవుని ముందు మనుషులందరూ సమానమే , అతని నామాన్ని పలికే అధికారం అన్ని కులాలకు ఉంది అతని ఆలయం ప్రవేశం కులాలకు అతీతంగా అందరిది. అని తెలియజేసినారు. తదుపరి అక్కడ ఉన్న వృద్ధులకు బిక్షటన చేసుకునే వారికి పండ్లు పంచి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ గోళ్ళ కేశవులు , సుధీర్,రమేష్ అర్చక స్వాములు ,హరి మొదలగు వారు పాల్గొన్నారు.

పిడుగుపాటు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పిడుగు పాటు కారణంగా తీవ్రంగా నష్ట పోయిన కావలి రూరల్ మండ లం తుమ్మలపెంట పంచా యతీ చినరాముడు పాలెం గ్రామానికి చెందిన కోడూరు కుమార్ కుటుంబాన్ని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం పరామర్శించారు. పిడుగుపాటు కారణంగా కుమార్ ఇంటిలోని టీవీ, ఫ్రిడ్జ్, మిగిలిన గ్రూహెూపకరణ వస్తువులు కాలిపోయి తీవ్రంగా నష్టపోయారు. కుమార్ నివాసానికి చేరుకున్న సుబ్బానాయుడు తహసీల్దార్, ఎంపీడీవో లతో ఫోన్లో మాట్లాడి వీరికి తగిన న్యాయం జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు సోమయ్యగారి రమణ, మస్తాన్, వాయిల కనకయ్య, వనామి తిరుపతి, మోర్ల సురేష్ గౌడ్, తిరుపతి వెంకయ్య, రామారావు, ఆదయ్య, మామిళ్ళ బాబు, సుబ్బరాయుడు, పార్వతయ్య, వెంకటేశ్వ ర్లు పాల్గొన్నారు.

ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2023-2024 లో భాగంగా అమలు చేసే కార్యక్రమాల పై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహిం చారు. గ్రామంలో ప్రతి రైతు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేసే లాగా ప్రతి మహిళా సంఘం, గ్రామ సంఘం వారీగా తీర్మానం చేయాలన్నారు. గత ఏడాది మొత్తం ఎంత మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేశారు, ఇంకా చేయకుండా ఎంత మంది రైతులు మిగిలి ఉన్నారో చూసుకొని, గత ఏడాది చేసిన రైతులకు, కొత్త వారికి కూడా ఖచ్చితంగా ఈ ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేస్తామని తెలిపారు. అలాగే ప్రతి రైతు ఈ ఖరీఫ్ సీజన్ లో 30 రకాలు నవ ధాన్యాలు చల్లుకోవాలని తెలిపారు. దీని ద్వారా భూమికి కావాల్సిన పోషకాలు లభించి ప్రధాన పంటల దిగుబడి పెరుగుతుందని వారు తెలిపారు. ఆ తర్వాత గ్రామంలోని స్కూల్ పిల్లలతో, రైతలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది కళావతి, పున్నారావు, గౌస్ జాన్, శ్రీహరి, శ్రీను, రమేష్, మాధవ్, పురుషితం, లక్ష్మీ, నాగేంద్ర, మాల్యాద్రి, ప్రభాకర్ పాల్గొన్నారు.



రఘురామయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : ఇటీవల ప్రమాదవశాత్తు ఆటో క్రింద పడి మరణించిన కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ చినరాముడు పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు గంజి రఘురామయ్య కుటుంబ సభ్యులను మంగళవారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. రఘురామయ్య నివాసానికి వెళ్లిన ఆయన అందరినీ పరామర్శించారు. తమ కుటుంబానికి అండగా ఉంటానని వారికి ధైర్యాన్ని ఇచ్చి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు సోమయ్యగారి రమణ, మస్తాన్, వాయిల కనకయ్య, వనామి తిరుపతి, మోర్ల సురేష్ గౌడ్, తిరుపతి వెంకయ్య, రామారావు, ఆదయ్య, మామిళ్ళ శెట్టి, మామిళ్ళ బాబు, సుబ్బరాయుడు, పార్వతయ్య, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

కొండబిట్రగుంటలో రామానుజ జయంతి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రామానుజ జయంతి సందర్భంగా మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృత అభిషేకం విశేష ఆరాధన సాయంత్రం రామా నుజుల స్వామి వారికి పల్లకి సేవ ఉత్సవం ఆలయ అర్చకులచే నిర్వహించిన అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలపై వేధింపులు ఆపాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: అంగన్వాడి కార్యకర్తపై జరుగుతున్న వేధింపులను ఆపాలని జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సీతారాంపురం మండలం సీతారాంపురం హరిజనవాడ అంగన్‌వాడీ కార్యకర్త పి వినీత వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య యత్నానికి చేసిన ఘటన విదితమే. మంగళవారం జిల్లా సిఐటి నాయకులు సహచర అంగన్వాడి కార్యకర్తలు ఆమెను స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించి అనంతరం విద్యాసాల ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ వినీత యాక్టింగ్ సూపర్వైజర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పథకం ప్రకారం ఆమెపై దాడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సంబంధిత శాఖ ఉన్నత అధికారులు రికార్డులను పరిశీలించి తేడా ఉంటే నోటీసు పంపించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తోటి సూపర్వైజర్ పై మరో ఇద్దరు సూపర్వైజర్ లను తనిఖీకి పంపించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు . అనంతరం మరోమారు విలేకరులతో కలిసి వచ్చి తనిఖీ చేయడం దారుణమని అన్నారు. వినీత అవినీతికి పాల్పడుతుందని నిరూపించగలిగే సాక్షాలు సంపాదించారని ఆయన సిఐటియు నాయకునిగా ప్రశ్నిస్తున్నాను అన్నారు. దురదృష్టవశాత్తు ఆమె మరణించి ఉంటే కుటుంబ పరిస్థితి ఏమిటి? అధికారుల వేధింపుల ఎక్కువ అయ్యాయని అన్నారు .జర్నలిస్టుల సోదరులకు ఒక వార్త ప్రచురించేటప్పుడు ఆధారాలతో ప్రచురించాలని ఆయన మనవి చేశారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారని అన్నారు . మెరుగైన వైద్యం కోసం అవసరమైతే నెల్లూరుకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు అనంతరం స్థానిక సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓని కలిసి వినితపై జరుగుతున్న వేధింపులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు కోరారు. ఆమెకు న్యాయం జరగకపోతే సీఐటీయూ నాయకులు తాము చూశాను. అని నువ్వు పోలీస్ స్టేషన్ రిపోర్టు చేసావ్ అనుకో పోలీసులు రిపోర్ట్ తీసుకోలేదు.. అది మనకు అవసరం లేదు ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని అన్నారు. జిల్లా సిఐటీయు కార్యవర్గ సభ్యులు గడ్డం నాగేశ్వరరావు సిఐటీయు నాయకులు కాకు వెంకటయ్య కోడె రమణయ్య, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మహాలక్ష్మి , రజియాలక్ష్మి పాల్గొన్నారు.

మలేరియా అవగాహనపై భారీ ర్యాలీ

విశాలాంధ్ర- కొండాపురం: మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో "ప్రపంచ మలేరియా దినోత్సవం" సందర్భంగా భారీ ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నసీరుద్దీన్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఎలా వస్తోంది, దాని లక్షణాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ప్రాధాన్యత, వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దేశంలో మలేరియా ప్రస్తుత పరిస్థితులు, ప్రతి శుక్రవారం డ్రైడే ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత గూర్చి విపులంగా తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2023 సంవత్సరాన్ని "జీరో మలేరియా కేసులను గుర్తించే సమయం కోసం పెట్టుబడి, ఆవిష్కరణ, అమలు" అనే థీమ్ తో గుర్తించినట్లు తెలిపారు. మలేరియా లేదా చలి జ్వరము అనేది దోమల ద్వారా వ్యాపించే వ్యాధి. ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. దోమలు పుట్టకుండా అదుపు చేయడం, దోమలు కుట్టకుండా చూసుకోవడం, దోమ కాటుకు గురైతే సరైన మందులు తీసుకోవడం వంటివి చేయాలన్నారు. ఇంటి కిటికీలకు, తలుపులు దగ్గర, లెట్రిన్ వెంట్ పైపుకు మస్కిటో మెష్ వైర్ ఏర్పాటు చేసుకోవాలి. దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలలో నిద్రించడం, మస్కిటో రెపెల్లెంట్స్

వాడటం. ఉదయం, సాయంత్రం 5 నుండి 6 గంటల సమయంలో తలుపులు, కిటికీలు మూసి ఉంచటం, పొడ వాటి చేతులు కలిగిన లేత రంగు దుస్తులు ధరించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ లోతట్టు ప్రాంతాలు లేకుండా చూడటం, నీటి నిల్వలపై సరైన మూతలు ఉంచటం, వారానికి ఒకసారి అనగా ప్రతి శుక్రవారం డ్రైడే నియమాన్ని పాటిస్తూ నిల్వ నీటిని పారబోసి శుభ్రపరచి అరగంట సేపు ఎండలో ఆరబెట్టి మరలా తాజాగా నింపుకోవాలి. దోమలు ఇళ్ల లోకి రాకుండా సాయంత్రం వేళ వేపాకు పొగ వేయవచ్చు. బంతి, తులసి, పుదీనా, రోస్ మేరీ వంటి మొక్కలను పెంచుకొనుట ద్వారా వాటినుండి వచ్చే ఘాటైన వాసనలకు దోమలు ఇళ్ల లోపలికి రాకుండా చూడవచ్చు. ఇంటి పరిసరాలలో దోమ డింభక నాశని, కీటక సంహారకాలను పిచికారీ మరియు ఫాగింగ్ చేయునపుడు, మలేరియా సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీచ రాజకీయాలు మానుకోండి

- వైసీపీ సీనియర్ నేత పాపకన్ను మధుసూదన్ రెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర-రాపూరు: 40 ఏళ్ల రాజకీయ కుటుంబం అని చెప్పుకునే వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి నీచ రాజకీయాలకు తెరలేపారని అందులో భాగమే రాపూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కార్యాలయంలో బాత్ రూమ్‌కి తాళాలు వేశారని, దళిత మహిళను అవమాన పరిచారని సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని, రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వైసీపీ సీనియర్ నేత పాపకన్ను మధుసూదన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం రాపూరు మండలంలో ని సంక్రాంతి పల్లిలో పాపకన్ను గార్డెన్స్‌లో మండల వైసీపీ నాయకులతో కలిసి పాపకన్ను మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేలుగా, రాజ్యసభ సభ్యులుగా చేసిన నేదురుమల్లి కుటుంబం ఎదుగుదల ఓర్వలేని ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి దళిత మహిళ కు అవమానం జరిగిందని దళితు లను ఉసిగొలిపారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని పాపకన్ను మధు సూధన్ రెడ్డి అన్నారు. 40 ఏళ్ల రాజకీయాలు చేసిన ఆనం రామనారాయణ రెడ్డి దిగజారి చిల్లర రాజకీయాలు చేస్తూ నేదురుమల్లి రామకుమార్ రెడ్డిని అయన అనుచరులను లక్ష్యంగా పెట్టుకొని లేని పోని వి అంట గట్టాలను కోవడం తెలివి తక్కువ తనానికి నిదర్శనమన్నారు. ఎంపీపీ బాత్ రూమ్ కి తాళాలు వేయాల్సిన అవసరం నేదురుమల్లి రామకుమార్ రెడ్డికి గాని ఆయన అను చరులకు లేదన్నారు. ఏదో కుట్ర కోణంలో భాగంగానే ఎంపీపీ కుమ్మరి గుంట ప్రసన్న నలుగురు చిల్లర నాయకులతో కలిసి కలెక్టర్ కి తప్పుడు ఫిర్యాదు చేసిం దన్నారు. నేదురుమల్లి రామకుమార్ రెడ్డి ముక్కుసూటి మనిషన్నారు. ఆనం రామనారాయణ రెడ్డి ఏదైనా చేయాలంటే ఎదురుగా చేయలేక దళిత మహిళను అడ్డం పెట్టుకుని చిల్లర రాజ కీయం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు నేదురుమల్లి రామ కుమార్ రెడ్డి, ఆయన అనుచరులపై ఆనం దుష్ప్రచారం చేశారని ఇంకా నాలుగు రోజులు పోతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కూడా అసత్యాలు ప్రచారం చేస్తారన్నారు. ఆదివారం రాత్రి అటవీశాఖ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న టేకు లారీలను అధికారులు పట్టు కుంటే దాన్ని కూడా ఆనం రామనారాయణ రెడ్డి ఆయన మనుషులు నేదురుమల్లి రామకుమార్ రెడ్డి అనుచరుడైన రాపూరు మండల సచివాలయ కన్వీనరు దందోలు నారాయణరెడ్డికి అంట గట్టడం ఎంత వరకు సమా జంసమన్నారు. వాట్స్ అప్‌ల లో అసత్యాలు ప్రచారం చేసిన వాళ్లపై కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన దేవాలయ కమిటీ మాజీ ఛైర్మన్, మండల వ్యవసాయ మండలి ఛైర్మన్ నె ల్లూరు రవీంద్ర రెడ్డి, బత్తిన పట్టాభిరామిరెడ్డి, దందోలు నారాయణరెడ్డి, బొడ్డు మధుసూదన్ రెడ్డి, రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, రాపూరు స్థానికులు ఎస్‌టి, ఎస్ సి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షు రాలు, రాపూరు సచివాలయ కన్వీనర్ సయ్యద్ అరీఫా, రాపూరు సచివాలయ కన్వీనర్ పిచ్చిరెడ్డి, రాపూరు మాజీ సర్పంచ్ పిట్టబోయిన వెంకటసుబ్బయ్య, రాపూరు సచివాలయ కన్వీనర్ దుమ్మాయి రమణయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'నాడు - నేడు' పనులు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న"నాడు-నేడు" అభివృద్ధి పనులను కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమములో భాగంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారు లతో కలిసి వెంకటేశ్వరపురం, భగత్ సింగ్ కాలనీ, కర్నాలమిట్ట మున్సిపల్ పాఠశాలలు, ఫతేఖాన్ పేట ఉర్దూ పాఠశాలలో అదనపు నూతన నిర్మాణాల పురోగతి, మౌలిక వసతుల కల్పన అంశాలను అడిగి పరిశీలించారు. నిర్దేశిత గడువులోపు పూర్తయ్యేలా పనులను వేగవంతం చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్,ఈ.ఈ. చంద్రయ్య, డీ.ఈ.అనిల్, ఏ.ఈ మాధవి పాల్గొన్నారు.

సమస్యలపై నినదించిన కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు.

- ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల ధర్నాతో దద్దరిల్లిన కలెక్టరేట్.
- ధర్నాకు ట్రేడ్ యూనియన్ల మద్దతు.
- ఉద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దని నేతల హెచ్చరిక

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు నినదించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఏపీ జేఏసీ అమరావతి చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఏఐటియుసి, సిఐటియు మద్దతుతో ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ అల్లంపాటి పెంచలరెడ్డి ప్రధాన కార్యదర్శి ఓ వి ప్రసాద్ ,రాష్ట్ర కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు సారధ్యంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ఏపీ జెఏసి అమరావతి సభ్య సంఘాల సభ్యుల నినాదాలతో కలెక్టరేట్ మారు మోగింది. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట కదం తొక్కారు. ప్రభుత్వ ఉద్యోగులు అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగ సంఘం నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి జిల్లా చైర్మన్ పెంచలరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు తక్షణమే ప్రభుత్వం బహిష్కరించాలని కోరారు 48 రోజులుగా సమస్యలపై ఏపీ జెఏసి అమరావతి చేపట్టి ఉద్యమం చేస్తున్న ప్రభుత్వం సమస్యలపై జాప్యం చేస్తుందన్నారు. సమస్యలపై జాప్యం చేస్తే ఉద్యోగులకు ప్రభుత్వానికి అంతర్యం పెరుగు తుందన్నారు. చిరు ఉద్యోగులైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లా జనరల్ సెక్రెటరీ ఓ.వి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల సహనాన్ని ప్రభుత్వం అలుసుగా తీసుకొని సమస్యలపై నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని తెలిపారు. సమస్యలు పరిష్కారంలో జాప్యం కారణంగా ఉద్యోగుల మదిలో మరో చలో విజయవాడ ఆలోచన వచ్చే విధంగా చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమానికి మద్దతు పలికిన ట్రేడ్ యూనియన్లకు ఈ సందర్భంగా ఆయన ఉద్యమ వందనాలు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యంతోనే ఈ ఉద్యమం ఉధృతం చేయాల్సి వస్తున్నదని ఇప్పటికే రాష్ట్ర కార్యవర్గం గౌ,ఎంసి యస్‌కి కూడా స్పష్టం చేసిందని సంఘ నాయకులు తెలిపారు. ఈనెల 28 న రాష్ట్ర కార్యవర్గం ఉద్యోగ సంఘాలు, ట్రేడ్ యూనియన్లతో జరిగే రౌండుటేబుల్ సమావేశంలో భవిష్యత్ కార్యచరణపై చర్చించి నిర్ణయాలు ప్రకటిస్తారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ అల్లంపాటి పెంచలరెడ్డి, ఎపి జెఏసి అమరావతి జిల్లా జనరల్ సెక్రటరీ . వి ప్రసాద్, ఏపిజేఏసి అమరావతి జిల్లా నాయకులు . మురళి . అమరావతి జిల్లా అసోసియేట్ చైర్మన్, ఇ.వి.యం. శరత్ బాబు ఆర్‌టిఒ , బాబురావు పి.ఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ఏ. రాజేష్ , గ్రామ సచివా లయ ఉద్యోగుల సంఘం, జిల్లా అధ్యక్షులు, రమేష్ గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి, యం. కృష్ణ చైతన్య ఇంజనీర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులతో పాటు పలు ప్రభుత్వ సంఘాల నాయకులు తోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షన్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు.

నగరం లో ఒక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లేకపోవడం అన్యాయం

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేటు, కార్పొరేట్ గవర్నమెంట్ ఇంటర్మీడియట్ కాలేజీలు కళాశాలలు ఉన్నాయి. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలానికి డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.. కానీ నెల్లూరు జిల్లా నెల్లూరు నగరం నందున ఒక ఒక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లేకపోవడం చాలా చెప్పుకోదగ్గ విషయం. నెల్లూరు నగరంలో కొన్ని వందల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.. కానీ అబ్బాయి కి సంబంధించిన ఒక్క డిగ్రీ కళాశాల లేకపోవడం చాలా బాధాకరమైన విషయం ప్రైవేటు హస్తాలలో డిగ్రీ విద్య తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ విద్యార్థులని ఆందోళన చేస్తున్నారు కావున నెల్లూరు జిల్లాలో నెల్లూరు నగరంలో వెంటనే ఒక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నామని కోరారు.

రాపూరు పోలీసు స్టేషన్ ను సందర్శించిన ఎస్‌పి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని పోలీస్ కార్యాలయాన్ని నెల్లూరు జిల్లా యస్.పి కె. తిరు మలేశ్వర రెడ్డి సంద ర్శిం చారు. మే నెల 1 వ తేదీ నుండి 7 వ తేది వరకు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వార్షిక బ్రహ్మో త్స వాల జరగనున్న నేపథ్యం లో ఈ బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన 4వ తేదీన సుమారు 60 వేల నుండి లక్షమందికి పైగా భక్తులు రావచ్చనే అంచనాలతో, భక్తుల రద్దీని క్రమబద్ధీక రించి,వచ్చిన భక్తులకు ఎలాం టి అసౌకర్యం కలగకుండా పోలీ సు శాఖ నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారుల తో, సిబ్బందితో సమీక్ష నిర్వహిం చినట్లు యస్.పి కె.తిరుమలే శ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆత్మకూరు డి.యస్. పి కోటా రెడ్డి ,రాపూరు సి.ఐ కోటేశ్వర రావు ,యస్.ఐ కాంతి కుమార్,సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు, పాత మున్సిపల్ ఆఫీస్ పరిధిలో పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో చల్లా ఇందిరమ్మ 2వ వర్ధంతి సందర్భంగా వారి అల్లుడు బి. శాంతి భూషణ్ రెడ్డి సూపరింటెండెంట్, ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్, వారి కుమార్తె కళారాణి, ఎఈవో అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ వారు అన్నదానం ఏర్పాటు చేశారు. కోవిడ్ టైంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, పట్టణ నిరాశ్రయుల కేంద్రం వారికి కొత్త దుస్తులు అందించడం, అన్నదానం నిర్వహించామని వారి సేవలు అభినందనీయం అని ఉద్యోగ సంఘ నాయకులు చేజెర్ల సుధాకర్ రావు కొనియాడారు. ఈ అన్నదానంలో సంస్థ నిర్వాహకులు దాసరి సుందరం సేవా టీం నిర్వాహకులు అరవ. పరిమళ, కోలా రవి, ముత్యాల శ్రీనివాసులు, గొల్ల కిషోర్,శిరీష కుటుంబ సభ్యులు అఖిల్ కుమార్ రెడ్డి, వరుణ్ భార్గవ్ పాల్గొన్నారు.

నెల్లూరు మేయర్‌పై దాడికి జనసేన ఖండన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సభ్య సమాజం చూస్తుండగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన నాయకులు ఈ దాడి చేయడం సిగ్గుచేటు.. అంబేద్కర్ ఆశించినట్లుగా అభివృద్ధి ఫలాలు అందరికీ అందే విధంగా గిరిజన సోదరి మేయర్ కావడం హర్షించడం పోయి ఆమెపై దాడికి దిగడం అమానుషం అన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించిన వారి ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. అన్ని వర్గాల వారికి అభివృద్ధి అందాలి అని కాంక్షించే అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అని, జనసేన తరపున ఈ దారుణాన్ని ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారికి తగు శిక్షపడే వరకు సోదరి స్రవంతి చేసే న్యాయ పోరాటానికి తాము మద్దతు ఇస్తున్నామన్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మంగళవారం నెల్లూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

శ్మశానానికి హద్దులు చూపండి..

విశాలాంధ్ర-మనుబోలు: మండలంలోని కాగితాల పూరు గ్రామంలోని విశ్వబ్రహ్మణుల శ్మశానానికి హద్దులు చూపించాలని విశ్వబ్రహ్మణ సంఘ నాయకులు కోరారు. మంగళవారం తహశీల్దారు లక్ష్మీనారాయణను కలిసి వినతి పత్రాన్ని అంద జేశారు. గ్రామంలోని శ్మశానాన్ని స్థానికులు ఆక్ర మించి వేస్తున్నరన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరత రాలు గా గ్రామంలోని పోరంబోకు స్థలాన్ని శ్మశానంగా వాడు తున్నామన్నారు. స్థాని కులు ఆక్రమించి వేస్తున్నారని వారు వాపోయారు. శ్మశానానికి హద్దులు చూపించి, ఆక్రమ ణల చెరనుంచి విడిపిం చాలన్నారు. హద్దులు చూపితే చుట్టూ ఫెన్సింగ్ వేసి కాపాడు కుంటామన్నారు. ఈ కార్యాక్రమంలో విశ్వబ్రహ్మణ సంఘ మండల అధ్యక్షుడు రాము అచారీ, గౌరవాధ్యక్షుడు జగదీష్ బాబు, మునికృష్ణయ్య పాల్గొన్నారు.

రైతులకు రెండో పంటకు సాగునీరు

-150 క్యూసెక్కులు నీరు విడుదల- ఇరిగేషన్ ఈ ఈ నాగరాజు

విశాలాంధ్ర -మనుబోలు: రైతులకు రెండో పంటకు సమృద్ధిగా సాగునీరు అందజేస్తా మని ఇరిగేషన్ ఈఈ నాగరా జు తెలిపారు. స్థానిక యంపిడిఓ కార్యాల యం లోని సమావేశ మందిరంలో పార్టీలకతీతంగా మంగళవారం రైతులతో సమావేశం నిర్వహిం చారు. ఈ ఏడాది ధాన్యం ధరలు ఎక్కువగా ఉండటం తో తాము రెండో పంటను సాగు చేయాలనే ఆలోచనలో ఉన్నామని రైతులు తెలిపారు.దీనితో కండలేరు ఆయకట్టు క్రింద వున్న చెరువులకు సాగు నీరు అందించాలని వారు కోరారు. అయితే పిదూరు పాలెం చెరువు లో జైకా పనులు జరుగుతున్నందు వల్ల ఆ చెరువు కు సాగునీరు ఇవ్వలేమని అదికారులు తెలిపారు. కండలేరు ఆయకట్టు పరిధిలోని బద్దెవోలు, వెంకన్న పాలెం, కట్టువ పల్లి, కొలను కుదురు, ఎల్ ఎన్ పురం, పిదూరు, మనుబోలు, కాగితాల పూరు గ్రామాలలోని ఎనిమిది చెరువులకు సాగునీరు అంద జేస్తామన్నారు. గురువారం కండలేరు లో లెవల్ నుంచి 150 క్యూసెక్కుల సాగునీరు ను విడుదల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ అనిల్ కుమార్, ఏ ఈ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

మాచిరెడ్డి, అన్నా బత్తినకు జిల్లాస్థాయి అవార్డులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: పంచాయతీలో చేసిన అభివృద్ధి, సామాజిక భద్రత, మహిళ సాధికారిక వంటి అంశాలలో పనిచేసినందుకు గాను పాటూరు వారి కండ్రిగ, దువ్వూరు వారి పాలెం పంచాయితీలకు పంచాయతీరాజ్ శాఖ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో మాచిరెడ్డి రాజారాం రెడ్డికి, అన్నా బత్తిన కృష్ణవేణికి ఉద్యానవన విశ్వవిద్యాలయం బోర్డు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ముత్తుకూరులో విలేక రులతో మాట్లాడుతూ ఇద్దరు సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతోనే గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే మండల స్థాయి అధికారులు కూడా సహకరించడం వల్లే తాము ఈ అవార్డుకు ఎంపికయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ సభకు అధ్యక్షత వహించారని తెలిపారు.

సంక్షేమం అభివృద్ధి చూసి ఓర్వలేకనే పిచ్చిరాతలు

- సర్వే ఫలితాలతో ప్రతిపక్షాలు నిద్రకు దూరం
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలను నేరుగా కలవడం లాంటివి చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తన అనుకూల మీడియాతో పిచ్చి రాతలు రాయిస్తూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఆత్మకూరు నియోజక వర్గ వైసీపీ, ప్రజాప్రతినిధులతో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పాలనలో భాగంగా ఇటీవల నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు ద్వారా రాష్ట్రం మొత్తం కోటి కుటుంబాలను చేరుకున్నామన్నారు. ఇప్పటి వరకు 80 లక్షల మిస్‌డ్ కాల్స్ ఇవ్వడం ద్వారా ప్రజల సంపూర్ణ మద్దతు వైసీపీ ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉందన్నారు. తాజాగా ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో 2024 ఎన్ని కల్లో 25 ఎంపీ స్థానాలకు24 స్థానాలు గెలుస్తాయని, వైసీపీ విజయ కేతనం ఎగురవేస్తుందని తెలిపిందన్నారు. ఇలా సర్వే ఫలితాలు రావడంతో ప్రతి పక్షాలకు నిద్రపట్టడం లేదని, గతంలో కూడా ఇదే సంస్థ సర్వేలో చెప్పిన విధంగానే ఫలితాలు రావడంతో ప్రతి పక్ష పార్టీల్లో భయం కనిపిస్తోందని అన్నారు. తాము చేసే పనుల్లో చెడు కనిపించక పోవడంతో వారు అనుకూల మీడియాలో పిచ్చి రాతలు రాయించు కుంటున్నారని, పాత్రికేయ విలువలు దిగజారే విధంగా అబద్దాలు రాయడం ఏమిటన్నారు. అవసరమైతే తాము నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్వయంగా వచ్చి పరిశీలించుకోవచ్చునని, ఇదే విషయాన్ని తాను గతంలో ఎన్నోసార్లు తెలిపానన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ఇచ్చిన హామీల న్నింటిని నెరవేర్చారని, ప్రతి ఒక్కరి సంక్షేమం తనదిగా భావిస్తూ నవరత్నాల పథకాలతో అందరికి ఆర్థికతోడ్పాటును అందిస్తున్నారన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన విదేశీవిద్య, నాడు -నేడు లాంటి పథకాలతో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూనే, 100 ఏళ్ల తరువాత రీసర్వే నిర్వహించి రైతులకు భవిష్యత్తులో కూడా కష్టం రానివ్వకుండా చూస్తున్నారన్నారు. ఇటీవల చుక్కల భూముల సమస్యలను పరిష్క రించడంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లి విరు స్తోందన్నారు. ఆర్‌బికేలు, వ్యవసాయ సహకారాలు అందిస్తున్నా రన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని మరింత గా పెంచి ఇతర రాష్ట్రాల్లో సైతం వర్తింప చేస్తున్నారని, మరిన్ని రోగాలను ఆరోగ్యశ్రీ లో చేర్చడం లాంటి అంశాల ద్వారా అందరికి తోడుగా నిలుస్తున్నా రని పేర్కొన్నారు. ముఖ్యం గా ఆత్మకూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులందరూ వైసీపీకి భారీ మెజారిటీ వచ్చేలా అహర్నిశలు కృషి చేస్తామని ముక్తకంఠంతో పేర్కొన్నారు.

ప్రైవేటు ప్రాజెక్టుల్లో ఉపాధి : మంత్రి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రాజెక్టులు వస్తే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని భూములు ఇచ్చిన వారికి ఉపాధి చూపక గత ప్రభుత్వాలు మోసం చేశాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి తాకాని గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం మండలంలోని పైనాపురం పంచాయతీ పరిధిలో దేవరదెబ్బ గిరిజన కాలనీ, చిన్న గిరిజన కాలనీ, బీసీ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టులు వస్తే వాటి ఏర్పాటు కు స్థానికులు భూములు ఇస్తే ప్రస్తుతం కంటే ప్రాజెక్టులు వచ్చాక ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని గత ప్రభుత్వాలు స్థానికులను మోసం చేశాయని, భూములు కోల్పోయి, ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అయితే తాము ప్రైవేటు రంగంలో కూడా స్థానికులకు 75 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. అలాగే ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మూడవ యూనిట్ను జాతికి అంకితం చేసిన సందర్భంగా స్థానికులకు జెన్కోలో మరో 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే 200 మందికి స్థానికులకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేశామన్నారు. ఇచ్చిన హామీలను ఎప్పటికప్పుడు నెరవేర్చుకుంటూ ప్రజల్లోకి తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తీసుకుని వెళుతున్నామని, అలాగే స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుంటున్నామని తెలిపారు. గడపగడపకు కార్యక్రమంలో ఇచ్చిన హామీలను త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కూడా పూర్తి కావచ్చిందని ఆయన తెలిపారు. మత్స్య కార్యతర ప్యాకేజీ 36 కోట్ల రూపాయలు మంజూరు చేసి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, మండల గృహసారథుల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి, మునుకూరు జనార్దన్ రెడ్డి, దూరు చంద్రశేఖర్ రెడ్డి, టి పి. గూడూరు మండల కన్వీనర్ శంకరయ్య గౌడ్, రాచపల్లి శ్రీనివాసులు, సర్పంచులు విజయ్ కుమార్, బూదురు లక్ష్మి, అన్నా బత్తిన కృష్ణవేణి, మస్తానమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

నాపై దాడి చేసిన కార్పొరేటర్లను వెంటనే అరెస్ట్ చేయండి

జిల్లా ఎస్పీకి మేయర్ వినతి

విశాలాంధ్ర -నెల్లూరు కార్పొరేషన్: నగరపాలక సంస్థ సర్వ సభ్య సమావేశంలో తనపై దాడి చేసిన కార్పొరేటర్లను వెంటనే అరెస్ట్ చేయాలని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డిని మంగళవారం సహచర కార్పొరేటర్స్ తో కలిసి నగర మేయర్ స్రవం తి జయవర్ధన్ కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్ స్రవంతి మా ట్లాడుతూ సోమవారం నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో తన పై దాడి చేసిన కార్పొరేటర్స్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫొటో సాకుగా చెప్పి ఒక కుట్ర పూరిత కోణంలో నిన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో మొయిళ్ల గౌరీ, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, ముగ్గురు కార్పొరేటర్లు తన చీరను కూడా లాగి కనీసం మేయర్ అని గౌరవం లేకుండా ఒక గిరిజన మహిళ అనే కనీస మానవత్వం లేకుండా నాపై దాడి చేశారన్నారు. ప్రజలు, పత్రికా విలేక రులు అందరూ ప్రత్యక్ష సాక్షులే అని, కేవలం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంటనేను ఉన్నానని, తనకు తండ్రి సమానుడైన మా నాయకుడు వెంట నడవడం తప్పా? అని ప్రశ్నించారు. కుట్ర పూరి తంగా దాడిచేస తనను భయభ్రాంతులకు గురి చేయాలనే ఒక ఉద్దేశం తోనే, ఇబ్బంది పెట్టాలనే ధోరణితో ఈ దాడి జరిగిందన్నారు. ఈ విష యా న్ని తాను జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి కూడా తీసుకెళతానన్నారు. జిల్లా ఎస్పీని కలిశామని, ఎస్పీ సానుకూలంగా స్పందించారన్నారు. చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు అన్ని తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య మాట్లాడుతూ ఒక గిరిజన మహిళపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిస్తామని తెలిపారు. దాడికి పాల్పడిన కార్పొరేటర్స్‌ను అరెస్టు చేయకుంటే రేపు ఉదయం 10 గంటలకు నెల్లూరు కలెక్టర్ ఆఫీస్‌లో గిరిజన సంఘాలు అందరితో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు.

టిడిపి విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరి నియోజకవర్గం వెంకటగిరిలో మంగళవారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజక వర్గ విస్తృతస్థాయి సమావేశం మాజీ శాసనసభ్యులు వెంకటగిరి ని యోజకవర్గ ఇన్చార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యం లో జరిగి న సమావేశానికి రాపూరు మం డలం నుండి రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, రాపూరు స్థానికు లు తిరుపతి పార్లమెంట్ మైనార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు మరియు రాపూర్ పం చాయితీ పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తియర్,తిరుపతి పార్ల మెంట్ ఉపాధ్యక్షు లు కొండ్లపో డి రాఘవరెడ్డి,రాపూరు పంచా యతీ పట్టణ ఉపాధ్యక్షుడు డా క్టర్ వేణుగోపాల్, వెంక టగిరి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులుమరియు 68 బూత్ ఇంచార్జ్ ఎస్.కెఅహ్మ ద్ 66 బూత్ ఇంచార్జి ఎస్కే లతీ ఫ్ , 67 బూతు ఇంచార్జ్ షేక్ అంజాద్, మండలమైనార్టీకార్య దర్శి రాపూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ సికిం దర్, రాపూరు మండల మైనారి టీ అధ్యక్షుడు, 69 బూత్ ఇంచార్జ్ షేక్ గౌస్ భాషా లు వెంకటగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు సమావేశంలో పాల్గొన దం జరిగింది.

టీబి రోగులకు పౌష్టికాహారం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలంలోని పలు

గ్రామాల్లో ఉన్న క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం ప్యాకె ట్లను వైద్యాధికారి సురే ష్ బాబు అందజేశారు. మంగళవారం స్థానిక ప్రాథ మి క ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భం గా మండలంలోని ఏఎస్పేట చవట భీమవరం గుడిపాడు గ్రామాల్లోని ఐదుగురు టీబీ రోగులకు అవగాహన కల్పించారు. సక్రమంగా మందులు వాడితే వ్యాధి త్వరగా నయం అవుతుందని నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. టీబీ కంట్రోల్ ల్యాబ్ సూపర్వైజర్ సుధాకర్ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ, హెచ్ఈ ఓ, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణకు సహకరించండి: కమిషనర్

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించి, సేకరణ వాహనాలకు గృహ వ్యర్థాలను అందించాలని కమిషన ర్ వికాస్ మర్మత్ కోరారు. స్థానిక చిల్డ్రన్స్ పార్క్, కాంతమ్మ ఆశ్రమం, ఏ.సి నగర్ మెయి న్ రోడ్ మస్టర్ పాయింట్లను కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును పరిశీలించారు. ముందస్తు అనుమ తులు లేకుండా విధులకు గైర్హాజరైన సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ తడి, పొడి చెత్తను విడివిడిగా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చి తిరిగి ప్రకృతిలోకి తీసుకురాగలమని కమిషనర్ ప్రజలకు వివరించారు. వాహనాలకు కాకుండా బహిరంగ ప్రదేశాల్లో, డ్రైను కాలువల్లో చెత్తను వేయడం వలన దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని, అలాంటి వారి సమాచారం అందిస్తే జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు.అనంతరం స్థానిక సచి వాలయాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. సచివాలయంలో ఇన్స్పెక్షన్ రిజిస్టర్ తో పాటు స్పందన రిజిస్టర్ ను సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. వసూలు చేసిన పన్నులను సకాలంలో డిపాజిట్ చేయాలని, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సచివా లయ ప్రాంగణంలో ప్రదర్శిం చాలని కమిషనర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టి.పి.ఆర్.ఓ ప్రసాద్, ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

మేయర్ పై దాడి చేయడం అప్రజాస్వామ్యం: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి పై దాడి చేయ డం అ ప్రజాస్వామ్యం దాడిని ఖండించిన సీపీఐ నాయకులు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సీపీఐజిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, శానవాజ్ మాట్లాడుతూ నిన్నటి రోజున మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం మందిరంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టారు నాకు చెప్పలేదే అన్న చిన్న మాటపై వైసిపి కార్పొరేటర్లు ఒక్కసారిగా నగర మేయర్ పొట్లూరి స్రవంతి పై దాడి చేయడం ఇది రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను కాలరాయడమే అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీల పైన తక్కువ చేసి మాట్లాడడం దాడులు చేయడం ఇవన్నీ మనం ఎక్కడో బీహార్ ఉత్తర ప్రదేశ్ బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయి రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆ పనికిమాలిన సంస్కృతి మన రాష్ట్రంలో కూడా వ్యాపించింది మన నెల్లూరులో ఇలాంటి ఘటన జరగడం కూడా వైసిపి నియంత పాలనకు నిదర్శనం ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి అన్ని కులాలు మతాలు వారికి సమానంగా చూసే మనస్తత్వమే ఉంటే తక్షణమే పరోక్షంగా ప్రత్యక్షంగా మేయర్ పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన శిక్ష విధించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. లేకుంటే 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అజీజ్ అహ్మద్, నాగేంద్ర, గోపాల్, కిషోర్, బాబు పాల్గొన్నారు.

పోలినేనిపాలెంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర -పలేటివారిపాలెం: మండలంలోని పోలినేనిపాలెం పంచాయతీలోని సైడుకాలువలు పూడిపోవడం వలన పంచాయతీ ప్రజలు అనేక సమస్యలు ఎదురు కొంటున్నారు ఆసమస్యను గుర్తించిన యంపిటీసి చింతల పూడి రవీంద్ర, సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలినేని పాలెం లోని రోడ్డు కిరువైపుల ఉన్న సైడుకాలువలలో పేరుకుపోయిఉన్న చెత్తా చెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు ప్రజలందరూవ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు వైసీపీ నాయకులు అనుమోలు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని కొండయ్య పాలెం గ్రామ సచివాలయంలో స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ తనిఖీ చేశారు. అయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 100 శాతం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలన్నారు.సిబ్బంది యూనిఫారంలో విధులకు హాజరు అవ్వాలని అన్నారు ప్రజలకు అందులో అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం హౌసింగ్ ఏఈ రామకృష్ణతో కలిసి హౌసింగ్ ప్లాట్లను పరిశీలించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తగు సూచనలు సలహాలు చేశారు కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్ష మండల కోఆర్డినేటర్ షేక్ గాజుల ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి నాగుర్వి పాల్గొన్నారు.

రెండు సంవత్సరాలల్లో 12 వేలకు పైగా క్యాన్సర్ చికిత్స

మెడికవర్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రెండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసిన , క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ చెందిన వివిధ విభాగాల కాన్సర్ నిపుణులు, మెడికవర్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్ సిబ్బంది కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెడికవర్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రముఖ కార్డియాలజిస్ట్ మెడికవర్ హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ అనిల్ కృష్ణారెడ్డి తన సొంత జిల్లా ఆయన నెల్లూరులో ఇక్కడి ప్రజలకు అత్యాధునిక క్యాన్సర్ సదుపాయాల తో అనుభవజ్ఞులైన డాక్టర్లు ఆధునిక వైద్య పరికరాలు కలిగి 24ఇంటు7 ఎమర్జెన్సీ క్యాన్సర్ సేవలు అందరికి అందుబాటులో ఉండాలని మెడికవర్ హాస్పిటల్స్ వారు క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ని స్థాపించడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లా పరిసర ప్రాంత ప్రజలకు ఆధునిక, అత్యాధునిక కాన్సర్ వైద్య సేవలు కోసం చెన్నై, హైదరాబాదు వంటి మహానగరాలకు వెళ్లనవసరం లేకుండానే ఇక్కడే అన్ని అత్యాధునిక పరికరాలతో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా అమలు చేస్తూ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ ఉండడం మెడికవర్ హాస్పిటల్స్ ప్రత్యేకతగా ఆయన పేర్కొన్నారు. రెండు సంవత్సరాల లో దాదాపు 12 వేల మంది క్యాన్సర్ వ్యాధి చికిత్స కోసం రాగా అందులో 9000 మందికి ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించడం జరిగిం దన్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సీనియర్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జి రంగరామన్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు వల్ల ఇప్పుడు కాన్సర్ వ్యాధి ఎక్కువగా చూస్తున్నాం. క్యాన్సర్ వ్యాధిని మనం మొదటి దశలో గుర్తిస్తే పేషెంట్ ని కాపాడగలం. వ్యాధి ముదిరిన తర్వాత కూడా వారికీ

ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీ చికిత్సతో వారి జీవితకాలాన్ని పెంచ వచ్చుని అన్నారు.డాక్టర్ గణేష్ మాట్లాడుతూ మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నందు అన్ని విభాగాల మెడికల్, సర్జికల్ , రేడియేషన్ అంకాలజిస్ట్లు 24ఇంటు7 అందుబాటులో ఉండడం వల్ల రెండు సంవత్స రాలలో అత్యాధునిక పెట్ సీటి స్కాన్ లు 1650 చేశామన్నారు. దాదాపు 400 పైగా క్యాన్సర్ సర్జరీ లు కూడా చేశామన్నారు , 5500 పైగా కీమోథెరపీ చేయగా అందులో దాదాపు నాలుగు వేలకు పైగా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చేయడం ఒక రికార్డుగా పేర్కొనవచ్చు అన్నారు. అంతేగాక అత్యాధునిక రేడియేషన్ మెషిన్ ద్వారా 600 పైగా రేడియేషన్ కేసులు రాగ అందులో 440 కి పైగా ఆరోగ్యశ్రీ ద్వారా చేయడం విశేషం అన్నారు. 150 పైగా బ్రకిథెరపీ వచ్చాయి,అంతేగాక ఎంతో క్లిష్టమైన క్యాన్సర్ వ్యాధులకు కూడా సర్జరీలు విజయవంతంగా నిర్వహించి వ్యాధిని నివారించగలిగామన్నారు. ఇంకా ఎన్నో రకాల క్యాన్సర్ వ్యాధులకు ఆధ్యాత్మిక వైద్య సేవలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ముత్తు డాక్టర్ అవినాష్ మెడికల్ అంకాలజిస్ట్ శ్రీవిద్య ,రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్ ప్రియ ,డాక్టర్ నవీన్ రెడ్డి, మార్కెటింగ్ రీజినల్ హెడ్ ఉదయ్, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.